2652. (7) [2/813-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్(ర) కథనం: ప్రవక్త (స) జు'ల్ 'హిజ్జహ్ పదవ తేదీన మక్కహ్ లో ప్రవేశించి 'తహాఫె ఇఫా'దహ్ చేసారు. ఆ తరువాత మినా తిరిగి వచ్చి "జుహ్ర్ నమా'జును మినాలోఆచరించారు. (ముస్లిమ్)

## اَلْفَصْلُ الثَّانِيْ రెండవ విభాగం

٢٦٥٣ - [ ٨ ] ( لم تتم دراسته ) (٨١٣/٢)

عَنْ عَلِيٍّ وَعَائِشَةَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَا: نَهَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَنْ تَحْلِقَ الْمَرْأَةُ رَأْسَهَا. رَوَاهُ التِّرْمِذِيُّ.

2653. (8) [2/813-అపరిశోధితం]

'అలీ (ర), 'ఆయి'షహ్ (ర)ల కథనం: ప్రవక్త (స) స్త్రీలను తలగీయించటాన్నుండి వారించారు. (తిర్మిజి')

٢٦٥٤ - [ ٩ ] ( لم تتم دراسته ) (٨١٣/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ عَلَى النِّسَاءِ الْحَلْقُ إِنَّمَا عَلَى النِّسَاءِ التَّقْصِيْرُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ .

2654. (9) [2/813-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "స్త్రీలు తలవెంట్రుకలు గీయించటం ధర్మసమ్మతం కాదు. వారు తల వెంట్రుకలు కత్తిరించుకుంటే సరిపోతుంది."[64] (తిర్మిజి', అబూ దావూద్, దారమి)

هَذَا الْبَابُ خَالٍ مِّنَ الْفَصْلِ الثَّالِثُ

ఇందులో మూడవ విభాగం లేదు

=====

## ٩- بَابُ فِيْ التَّحْلل بَابٌ فِيْ تَقْدِيْمِ وَتَأْخِيْرِ بَعْضِ الْمَنَاسِكِ

## 9. హజ్ విధులను క్రమం మార్చి ఆచరించవచ్చు

యౌమున్న'హర్‌లో 'అరఫాత్ నుండి తిరిగి వచ్చిన తరువాత మినాలో ముందు రమీ ఆ తరువాత ఖుర్బానీ, ఆ తరువాత క్షవరం, ఆ తరువాత మక్కహ్‌లో 'తవాఫె ఇఫా'దహ్, ఆ తరువాత మినాలో రాత్రి గడపటం, ప్రవక్త (స) వీటిని ఈ క్రమంలోనే ఆచరించారు. (అబూ దావూద్)

٢٦٥٠ - [ ٥ ] ( متفق عليه ) (٨١٢/٢)

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم أَتَى مِنًى فَأَتَى الْجَمْرَةَ فَرَمَاهَا ثُمَّ أَتَى مَنْزِلَهُ بِمِنى وَنَحَرَ نُسُكَهُ ثُمَّ دَعَا بِالْحَلاَّقِ وَنَاوَلَ الْحَالِقَ شِقَّهِ الْأَيْمَنَ فحلَّقه ثُمَّ دَعَا أَبَا طَلْحَةَ الْأَنْصَارِيَّ فَأَعْطَاهُ إِيَّاهُ ثُمَّ نَاوَلَ الشِّقَّ الْأَيْسَرَ فَقَالَ: "احْلِقْ" فَحَلَقَهُ فَأَعْطَاهُ طَلْحَةَ فَقَالَ: "اقْسِمْهُ بَيْنَ النَّاسِ".

2650. (5) [2/812-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) మినాలో వచ్చిన తర్వాత ముందు జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ వద్దకు వెళ్ళారు. దానికి కంకరరాళ్ళు కొట్టారు. ఆ తరువాత మినాలోని తన నివాస స్థలంలో ఒంటె ఖుర్బానీ ఇచ్చారు. ఆ తరువాత మంగలిని పిలిపించి తన తల వెంట్రుకలను కుడి వైపునుండి గీయ మన్నారు. ఆ మంగలి కుడివైపు గీసాడు. ఆ తరువాత ప్రవక్త (స) అబూ 'తల్'హా అన్సారీని పిలిపించారు. అతను రాగానే గీసిన వెంట్రుకలను అతనికి ఇచ్చారు. ఆ తరువాత ఎడమవైపుతిరిగారు. మంగలిఎడమవైపు ఉన్న వెంట్రుకలను గీసాడు. ప్రవక్త (స) ఆ వెంట్రుకలను కూడా అబూ 'తల్'హాకు ఇచ్చి, 'ఈ వెంట్రు కలను ప్రజల్లో పంచిపెట్టు,' అని అన్నారు.[63] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٥١ - [ ٦ ] ( متفق عليه ) (٨١٣/٢)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كُنْتُ أُطَيِّبُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَبْلَ أَنْ يُحْرِمَ وَيَوْمَ النَّحْرِ قَبْلَ أَنْ يَطُوْفَ بِالْبَيْتِ بِطِيبٍ فِيْهِ مِسْكٌ.

2651. (6) [2/813-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) కు ఇ'హ్రామ్' ధరించటానికి ముందు సువాసన ద్రవ్యాలు రాసేదాన్ని అదే విధంగా ఖుర్బానీ రోజు బైతుల్లాహ్ 'తవాఫ్ చేయడానికి ముందు సువాసన ద్రవ్యాలు రాసేదాన్ని. వాటిలో కస్తూరి కూడా ఉండేది. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٥٢ - [ ٧ ] ( صحيح ) (٨١٣/٢)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَفَاضَ يَوْمَ النَّحْرِ ثُمَّ رَجَعَ فَصَلَّى الظُّهْرَ بِمِنًى. رَوَاهُ مُسْلِمٌ.

---

63) వివరణ-2650: ఈ 'హదీసు' ద్వారా కుడి వైపునుండి క్షవరం చేయించుకోవటం ప్రవక్త (స) సంప్రదాయం అని తెలిసింది. ఇంకా ప్రవక్త (స) ఆ వెంట్రుకలను శుభసూచకంగా ప్రజల్లో పంచివేసారు. ఆ తరువాత అవి చాలా కాలం వరకు ప్రవక్త (స) అనుచరుల వద్ద ఇతరుల వద్ద ఉండేవి.

64) వివరణ-2654: అంటే హజ్‌లో 10వ తేదన ఖుర్బానీ చేసిన తర్వాత పురుషులు తల వెంట్రుకలను గీయించాలి లేదా కత్తిరించాలి. స్త్రీలు తల వెంట్రుకలను కత్తిరించటం తప్పనిసరి విధి. గీయించటం వారికి తగదు.

ప్రతి విధిని వరుస క్రమంలో ప్రవక్త (స) సంప్రదాయానికి అనుగుణంగా నిర్వర్తించాలి. కాని ఒకవేళ మతిమరుపు వల్ల వరుసక్రమానికి వ్యతి రేకంగా జరిగితే మరేం ఫర్వాలేదు. 'హదీసు'ల ప్రకారం పండితుల అభిప్రాయం ఇదే.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٦٥٥ - [ ١ ] ( متفق عليه ) (٨١٤/٢)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه و سلم وَقَفَ فِيْ حَجَّةِ الْوَدَاعِ بِمِنًى لِلنَّاسِ يَسْأَلُوْنَهُ فَجَاءَهُ رَجُلٌ فَقَالَ: لَمْ أَشْعُرْفَحَلَقْتُ قَبْلَ أَنْ أَذْبَحَ. فَقَالَ: "اذْبَحْ وَلَا حَرَجَ". فَجَاءَ آخَرفَقَالَ: لَمْ أَشْعُرْ فَنَحَرْتُ قَبْلَ أَنْ أَرْمِيَ. فَقَالَ: "ارْمِ وَلَا حَرَجَ". فَمَا سُئِلَ النَّبِيُّ صلى الله عليه وسلم عَنْ شَيْءٍ قُدِّمَ وَلَا أُخِّرَ إِلَّا قَالَ: "افْعَلْ وَلَاحَرَجَ".

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ: أَتَاهُ رَجُلٌ فَقَالَ: حَلَقْتُ قَبْلَ أَنْ أَرْمِيَ. قَالَ: "ارْمِ وَلَا حَرَجَ". وَأَتَاهُ آخَرُ فَقَالَ: أَفَضْتُ إِلَى الْبَيْتِ قَبْلَ أَنْ أَرْمِيَ. قَالَ: "اِرْمِ وَلَا حَرَجَ".

2655. (1) [2/814-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ బిన్ 'ఆస్ (ర) కథనం: ప్రవక్త (స) 'హజ్జతుల్ విదా'అలో అందరిముందు మినాలో నిలబడ్డారు. ప్రజలు తనను 'హజ్జ్‌కు సంబంధించిన ప్రధాన విషయాలను అడిగి తెలుసుకుంటారని, అదేవి ధంగా ప్రజలు వచ్చి అడిగే వారు, ప్రవక్త (స) వారి ప్రశ్న లకు సమాధానాలు ఇచ్చేవారు. ఒకవ్యక్తి వచ్చి ప్రవక్త (స)ను, 'తెలియక ఖుర్బానీకి ముందు తలగీయించు కున్నాను. ఏం చేయాలి.' - అంటే ముందు ఖుర్బానీ చేసి ఆ తరువాత తలగీయించు కోవలసింది. కనుక క్రమం తప్పాను. మరచి ముందు నేను తలగీయించు కున్నాను,' అని విన్నవించు కున్నాడు. దానికి ప్రవక్త (స), 'ఇప్పుడు నువ్వు వెళ్ళి ఖుర్బానీ చెయ్యి. వరుస క్రమం వ్యతిరేకతవల్ల మరేం ఫర్వలేదు,' అని అన్నారు. ఆ తరువాత మరోవ్యక్తి వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను కంకరరాళ్ళు కొట్ట డానికి ముందు, ఖుర్బానీ చేసాను. నేను ముందు కంకర రాళ్ళు కొట్టవలసింది. ఆ తరు వాత ఖుర్బానీ చేయవలసింది. కాని నేను మరచి పోయి ఖుర్బానీ చేసివేసాను,' అని విన్నవించు కున్నాడు. దానికి ప్రవక్త (స), 'నువ్వు వెళ్ళి కంకర రాళ్ళు కొట్టు, జరిగిన దానికి పాపమేమీ చుట్టుకోదులే,' అని అన్నారు. సారాంశం ఏమిటంటే వెనుకా ముందు జరిగిన దానిని గురించి ప్రశ్నించిన వారికి సమాధానంగా ప్రవక్త (స), 'మరేం ఫర్వాలేదు,' అని మాత్రమే చెప్పారు. (బు'ఖారీ, ముస్లిమ్).

ముస్లిమ్‌లోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, ఒక వ్యక్తి వచ్చి, 'కంకరరాళ్ళు కొట్టడానికి ముందు తలగీయించుకున్నాను,' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) నువ్వు కంకర రాళ్ళు కొట్టు, జరిగిందానికి పాపం ఏమీ లేదులే,' అని అన్నారు. మరొక వ్యక్తి వచ్చి, కంకరరాళ్ళు కొట్టడానికి ముందు బైతుల్లాహ్ తవాఫ్ చేసాను అని అంటే, ప్రవక్త (స), 'నువ్వు కంకరరాళ్ళు కొట్టు ముందూ వెనుకా జరిగిందానికి మరేం పాపం లేదులే,' అని అన్నారు.

٢٦٥٦ - [ ٢ ] ( صحيح ) (٨١٤/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُسْأَلُ يَوْمَ النَّحْرِ بِمِنى فَيَقُوْلُ: "لَا حرج". فَسَأَلَهُ رَجُلٌ فَقَالَ: رَمَيْتُ بَعْدَ مَاأَمْسَيْتُ. فَقَالَ: "لَا حَرَجَ". رَوَاهُ الْبُخَارِيُّ.

2656. (2) [2/814-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: ఖుర్బానీ రోజు మినాలో ప్రవక్త (స)ను వివిధ విషయాలను గురించి ప్రశ్నించడం, అంటే ముందూ వెనుకా జరిగిం దని విన్నవించు కోవడం జరిగింది. ప్రతిదానికి, 'దీన్ని చేయి మరేంఫర్వాలేదు,' అనఅన్నారు. ఒక వ్యక్తి వచ్చి 'నేను సాయంత్రం రమీ చేసాను దాని అసలు సమ యం ఉదయం ఉంది,' అని విన్నవించుకోగా ప్రవక్త (స), 'మరేం ఫర్వాలేదు,' అని అన్నారు. (బు'ఖారీ)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٦٥٧ - [ ٣ ] ( لم تتم دراسته ) (٨١٥/٢)

عَنْ عَلِيٍّ قَالَ: أَتَاهُ رَجُلٌ فَقَالَ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أَفَضْتُ قَبْلَ أَنْ أَحْلِقَ فَقَالَ: "احْلِقْ أَوْ قَصِّرْ وَلَا حَرَجَ". وَجَاءَ آخَرُ فَقَالَ: ذَبَحْتُ قَبْلَ أَنْ أَرْمِيَ. قَالَ: "ارْمِ وَلَا حَرَجَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2657. (3) [2/815-అపరిశోధితం]

'అలీ (ర) కథనం: ఒక వ్యక్తి వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను తల గీయించటానికి ముందు 'తవాఫె ఇఫా'దహ్ చేసాను.' దానికి ప్రవక్త (స), 'నువ్వు తల గీయించుకోలేదా తలవెంట్రుకలు కత్తిరించుకో. క్రమం తప్పితే మరేం ఫర్వా లేదు,' అని అన్నారు. మరో వ్యక్తి

వచ్చి, 'కంకరరాళ్ళు కొట్ట డానికి ముందు ఖుర్బానీ చేసాను,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'ఇప్పుడు వెళ్ళి కంకరరాళ్ళు కొట్టు, క్రమం తప్పిన దానికి మరేం పాపం లేదులే,' అని సమాధానం ఇచ్చారు. (తిర్మిజి')

### మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٦٥٨ - [ ٤ ] ( لم تتم دراسته ) (٨١٥/٢)

عَنْ أُسَامَةَ بْنِ شَرِيْكٍ قَالَ: خَرَجْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم حَاجًا فَكَانَ النَّاسُ يَأْتُوْنَهُ فَمَنْ قَائِلٍ: يَا رَسُوْلَ اللهِ سَعَيْتُ قَبْلَ أَنْ أَطُوْفَ أَوْ أَخَّرْتُ شَيْئًا أَوْ قَدَّمْتُ شَيْئًا فَكَانَ يَقُوْلُ: "لَا حَرَجَ إِلَّا عَلَى رَجُلٍ اقْتَرَضَ عِرْضَ مُسْلِمٍ وَهُوَ ظَالِمٌ فَذَلِكَ الَّذِيْ حَرِجَ وَهَلَكَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2658. (4) [2/815-అపరిశోధితం]

ఉసామా బిన్ షరీక్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వెంట 'హజ్జ్ చేయడానికి బయలుదేరాను. దారిలో ప్రజలు 'హజ్జ్ విషయాలను గురించి తెలుసుకోవడానికి ప్రవక్త (స) వద్దకు వస్తూ ఉన్నారు. వారిలో కొందరు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను 'తవాఫ్ చేయడానికి ముందే 'సఫా మర్వాల స'యీ చేసాను.' లేదా, 'ఫలానా పనిని నేను తరువాత నిర్వర్తించాను. దాన్ని ముందు చేయ వలసింది.' లేదా, 'ఫలానాపనిని నేను ముందుచేసాను దాన్ని తరువాత చేయవలసింది,' అని విన్నవించు కునేవారు. దానికి ప్రవక్త (స) అందరికీ, 'ఇందులో ఎటువంటి పాపం లేదు,' అని అనేవారు. అయితే అత్యా చారం, అగౌరవం పాలు చేయటం, శీలం దోచుకోవటం మొదలైన వాటికి మాత్రం ఇది మహా పాపం, దీనికి శిక్ష తప్పనిసరి,' అని అనేవారు. (అబూ దావూద్).

=====

## ١٠- بَابُ خُطْبَةِ يَوْمِ النَّحْرِ وَرَمْيِ أَيَّامِ التَّشْرِيْقِ وَالتَّوْدِيْعِ

## 10. ఖుర్బానీరోజు ప్రసంగం, తష్రీఖ్ దినాలలో కంకర్రాళ్ళు రువ్వటం, వీడ్కోలు 'తవాఫ్

జి'ల్-'హిజ్జహ్ 10వ తేదీన ము'జ్దలిఫహ్ నుండి మినా చేరిన తర్వాత అన్నిటికంటే ముందు కంకరరాళ్ళు కొట్టాలి, ఆ తరువాత ఖుర్బానీ చేయాలి, ఆ తరువాత తలగీయించు కోవాలి. ఆ తరువాత మక్కహ్ వెళ్ళి 'తవాఫె ఇఫా'దహ్ చేయాలి. దీన్ని గురించి పైన పేర్కొనడం జరిగింది.

జమ్రతుల్ 'ఉఖ్బహ్ పై కంకరరాళ్ళు విసిరిన తర్వాత, మినా మైదానంలో ఇమాముల్ 'హజ్జ్ ప్రసంగం చేస్తాడు. తౌ'హీద్ మరియు సున్నత్‌లకు అనుగుణంగా యౌమున్న'హ్ర్ ప్రత్యేకతలను మరియు ఖుర్బానీ నియమాలను ప్రత్యేకతలను ఇంకా 'హజ్‌కు సంబంధించిన మరియు ఖుర్బానీ నియమాలను ప్రత్యేకతలను ఇంకా 'హజ్జ్‌కు సంబంధించిన ఇతర ఆదేశాలను గురించి ప్రసంగం చేస్తాడు. మీరు ఈ ప్రసంగం వినడానికి తప్పకుండా వెళ్ళండి. ప్రశాంతంగా ప్రసంగం వినండి, అది మీకు అర్థం అయినా అవకపోయినా సరే.

ప్రవక్త (స) రమీ జిమార్ తర్వాత ప్రభావ పూరితమైన ప్రసంగం చేసారు. ఇందులో షరీ'అత్ ఆదేశాలను పేర్కొ న్నారు. హితబోధనలను హితోపదేశాలను వినిపిం చారు. అయితే వాటిలో అధికశాతం 'అరఫాత్‌లో ప్రసం గంలో చెప్పినవే ఉన్నాయి. వీటిని మళ్ళీ ఎందుకు చెప్పడం జరిగిం దంటే అక్కడ విననివారు ఇక్కడ వింటారని. అక్కడ విని ఉంటే మరీ బాగా గుర్తుంటా యని. కొన్ని క్రొత్త విషయాలు కూడా ప్రవచించారు.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٦٥٩ - [ ١ ] ( متفق عليه ) (٨١٦/٢)

عَنْ أَبِيْ بَكْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: خَطَبَنَا النَّبِيُّ صلى الله عليه وسلم يَوْمَ النَّحْرِ قَالَ: "إِنَّ الزَّمَانَ قَدْ اسْتَدَارَ كَهَيْئَتِهِ يَوْمَ خَلَقَ اللهُ السَّمَاوَاتِ وَالْأَرْضَ السَّنَةُ اثْنَا عَشَرَ شَهْرًا مِّنْهَا أَرْبَعَةٌ حُرُمٌ ثَلَاثٌ مُّتَوَالِيَاتٌ ذُوْ الْقَعْدَةِ وذُو الْحِجَّةِ وَالْمُحَرَّمُ وَرَجَبُ مُضَرَ الَّذِيْ بَيْنَ جُمَادَى وَشَعْبَانَ". وَقَالَ: "أَيُّ شَهْرٍ هَذَا؟"قُلْنَا: اللهُ وَرَسُوْلُهُ أَعْلَمُ فَسَكَتَ حَتَّى ظَنَنَّا أَنَّهُ سَيُسَمِّيْهِ بِغَيْرِ اِسْمِهِ فَقَالَ:" أَلَيْسَ ذَا الْحِجَّةِ؟" قُلْنَا: بَلَى. قَالَ: "أَيُّ بَلَدٍ هَذَا؟"قُلْنَا: اللهُ وَرَسُوْلُهُ أَعْلَمُ فَسَكَتَ حَتَّى ظَنَنَّا أَنَّهُ سَيُسَمِّيْهِ بِغَيْرِ اِسْمِهِ قَالَ: "أَلَيْسَ الْبَلْدَةَ؟ " قُلْنَا: بَلَى. قَالَ"فَأَيُّ يَوْمٍ هَذَا؟" قُلْنَا: اللهُ وَرَسُوْلُهُ أَعْلَمُ فَسَكَتَ حَتَّى ظَنَنَّا أَنَّهُ سَيُسَمِّيْهِ بِغَيْرِ اسْمِهِ. قَالَ: "أَلَيْسَ يَوْمُ النَّحْرِ؟" قُلْنَا: بَلَى. قَالَ: "فَإِنَّ دِمَاءَكُمْ وَأَمْوَالُكُمْ وَأَعْرَاضَكُمْ عَلَيْكُمْ حَرَامٌ كَحُرْمَةِ يَوْمِكُمْ هَذَا فِيْ بَلَدِكُمْ هَذَا فِيْ شَهْرِكُمْ هَذَا وَسَتَلْقَوْنَ رَبَّكُمْ فَيَسْأَلُكُمْ عَنْ أَعْمَالِكُمْ أَلَا فَلَا تَرْجِعُوْا بَعْدِيْ ضَلَالًا يَّضْرِبُ بَعْضُكُمْ رِقَابَ بَعْضٍ أَلَا هَلْ بَلَّغْتُ؟" قَالُوْا: نَعَمْ.